www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

కల్యాణ వైభోగమే

- వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం
- పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు సమర్పించిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి
- భారీగా తరలివచ్చిన ప్రజానీకం

తాళిబొట్టు చూపుతున్న పురోహితుడు

దేశంలోనే రెండో భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి శ్రీసీతారాముల కల్యాణం భక్త జనసందోహం, శ్రీరామ నామస్మరణల మధ్య వైభవంగా జరిగింది. క్రోధినామ సంవత్సరం సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని పౌర్ణమి పండు వెన్నెల్లో తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు, యాత్రికులు, పర్యాటకులు, సేవకులు పెద్దఎత్తున విచ్చేశారు. అంతకు ముందు సీతారాములవారిని ఆలయం నుంచి ఊరేగింపుగా మంగళ వాయిద్యాల నడమ కల్యాణ మండపం వద్ద ఆసీనులను చేశారు. వేదపండితులు ముందుగా ప్రత్యేక పూజలను నిర్వహించి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ వంశం గొప్పదంటే తమ వంశమే గొప్పదని కొంత మంది వేద పండితులు సీతమ్మ వైపు, శ్రీరాముల వారి వైపు మరికొందరుచేరి వేడుకను నేత్రపర్వంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాలనడుమ శ్రీసీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తులకు కనువిందు చేశాయి.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న టిటిడి ఇఒ దంపతులు

2లో

'పది'లమే

- రాష్ట్రంలో మూడవ స్థానంలో కడప
- 17వ స్థానంలో అన్నమయ్య జిల్లా
- 93.03 శాతంతో బాలికల జోరు
- కడపలో 79.43 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాలు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాయి. కడప జిల్లాలో 79.43 శాతం ఉత్తీర్ణతా శాతంతో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలిచింది. అన్నమయ్య జిల్లా 72.05 శాతం ఉత్తీర్ణతతో రెండు స్థానాల్ని కోల్పోయి 17వ స్థానంలో నిలిచింది. 2022-23 ఏప్రిల్‌లో నిర్వహించిన టెన్త్ పరీక్షలకు కడప జిల్లాలో 27,097 వేల మంది హాజరయ్యారు. బాలికలు 81.55 శాతం, బాలురు 77.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2021లో ఉమ్మడి కడప జిల్లా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆరవ స్థానం, 2022లో ఏడవ స్థానంలో నిలిచింది. 2023లో నాలుగో స్థానంలో నిలిచింది. తాజా ఫలితాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 79.43 శాతం ఉత్తీర్ణత శాతంతో మూడవ స్థానంలో నిలవడం విశేషంగా ఆకర్షిస్తోంది. కడప జిల్లాలోని 36 మండలాల పరిధిలోని 589 పాఠశాలలకు చెందిన 27,729 మంది విద్యార్థులు ఉన్నారు. 973 ప్రయివేటు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఉన్నారు. 202 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కేటగిరీలోని బి.కోడూరు మండలానికి చెందిన గోవిందాయపల్లి జిల్లా పరిషత్ పాఠశాల సున్నా ఫలితాల స్థానంలో నిలిచింది. మిగిలిన 2లో

టెన్త్ ఫలితాల్లో కడప, అన్నమయ్య మెరుగైన స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలో పార్వతీపురం, శ్రీకాకుళం తరువాత కడప మూడు, అన్నమయ్య జిల్లా 17వ స్థానంలో నిలిచాయి. టెన్త్ ఫలితాలను పరిశీలిస్తే కొంచెం మోదం కొంచెం ఖేదాన్ని కలిగించాయి. ఇంటర్ ఫలితాల్లో కడప, అన్నమయ్య జిల్లాల్లో నాలుగు స్థానాల్ని మెరుగుపరుచుకున్న సంగతి తెలిసిందే. టెన్త్ ఫలితాల్లో అన్నమయ్య జిల్లా రెండు స్థానాల కిందకి పడిపోవడం ఆందోళన కలిగించింది. తాజా ఫలితాల్లోనూ 93.03 శాతం ఉత్తీర్ణతతో బాలికలే ఆధిపత్యం సంపాదించారు. టెన్త్ ఫలితాల్లో మెరుగైన స్థానాలను సాధించడంతో జిల్లా విద్యాశాఖ విజయవంతమైందని చెప్ప వచ్చు.

నామినేషన్ల వెల్లువ

- కడప పార్లమెంట్‌కు 5
- రాజంపేట పార్లమెంట్‌కు 9
- కడప జిల్లాలో అసెంబ్లీకి 33
- అన్నమయ్య జిల్లాలో అసెంబ్లీకి 10

వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తరుపున నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్. మనోహర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్లు వెల్లువెత్తాయి. కడప, అన్నమయ్య జిల్లాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు 14, అసెంబ్లీ స్థానాలకు 43 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి 5, అన్నమయ్య జిల్లాలో 9 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ తరుపున కుంచం వెంకటసుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఓబయ్యనాయుడు, కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ నజీర్‌అహ్మద్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా దొడ్డపనేని రాజానాయుడు, వైసిపి అభ్యర్థిగా లక్ష్మీదివ్య, వైసిపి అభ్యర్థిగా పి.వి.మిధున్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం.శ్రీనివాసులు, ఇండిపెండెంట్లుగా సంగరాజు నాగేశ్వరరావు, సంగరాజుజ్యోతి, జయభారత్ పార్టీ తరపున బత్తల రామయ్య నామినేషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలోని అసెంబ్లీ నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, బిఎస్‌పి తరుపున పి.సుబ్బరాయుడు, కాంగ్రెస్ తరుపున షేక్ మహ్మద్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున ఇ.వి సురే ష్‌బాబు, మైదుకూరులో టిడిపి తరుపున పుట్టా సుధాకర్‌యాదవ్, కాంగ్రెస్ తరుపున జి.శ్రీరాములు, బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.డి.విజయజ్యోతి, 2లో

హోరా హోరీగా ప్రచారాలు 3లో

ప్రభుత్వ మద్యం దుకాణానికి తాళం 6లో

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలి 7లో

'నల్లారి' సోదరులకు డిపాజిట్లు కూడా దక్కవు 8లో

'పది'లమే..

(మొదటిపేజీ తరువాయి) 201 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. అన్నమయ్య జిల్లాలో 22,240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 19276 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈలెక్కన 86.67 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 83.65 శాతం, బాలికలు 89.71 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. బాలికల కంటే బాలుర ఉత్తీర్ణత శాతంలో పెరుగుదల కనిపించడం విశేషం.

బి.కొత్తకోటలో మార్కుల మెరిక

తాజా పదవ తరగతి ఫలితాల్లో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తమన్నా అనే విద్యార్థిని 594 మార్కులతో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన ఘనతను సొంతం చేసుకున్నారు. కడపలోని సాయిబాబా హైస్కూల్‌లో 593, 592, 591, 591 మార్కులతో ఉత్తమ ఫలితాలను నమోదు చేసింది. గతేడాది టెన్త్ ఫలితాల్లో కడపకు చెందిన వికాస్ హైస్కూల్‌కు చెందిన బాజంత్రి లక్ష్మీ చేతన 596 మార్కులు, సాయిబాబా స్కూల్‌కు చెందిన షేక్ రైసాఫాతిమా 595 మార్కు లు, బాలవికాస్‌కు చెందిన పులపపల్లి లోహిత 595 మార్కులు వరుస క్రమంలో నిలిచిన సంగతి తెలిసిందే.

కెజిబివిల్లోనూ ఉత్తమ ఫలితాలు

జిల్లాలోని 17 కెజిబివి పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాయి. 96.64 శాతం ఉత్తీర్ణత సాధించాయి. గతేడాది బి.కోడూరు, సింహాద్రిపురం వంటి పాఠశాలలో వ్యతిరేక ఫలితాలు కనిపించడం తెలిసిందే. తాజా ఫలితాల్లో కెజిబివి పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం. 10 కెజిబివి పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఏదేమైనా జిల్లాలోని కెజిబివి మొదలుకుని గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో రాణించడం గమనార్హం.

నామినేషన్ల వెల్లువ..

(మొదటిపేజీ తరువాయి) వైసిపి అభ్యర్థిగా దాసరి సుధ, బిజెపి తరుపున బొజ్జ రోశన్న, బొజ్జ అరుణరాజు, ఇండిపెండెంటు మద్దెల మల్లికార్జునరావు, సమాజ్‌వాదీ పార్టీ తరుపున బి.వెంకటసుబ్బరాయుడు, కమలాపురం వైసిపి అభ్యర్థిగా పి.రవీంద్రనాథరెడ్డి, సిపిఐ తరుపున గాలి చంద్ర, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నర్రెడ్డి కిషోర్‌రెడ్డి, కడప అసెంబ్లీకి ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ తరుపున షేక్ అలీ, రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియా శెట్టిపల్లి సుబ్రమణ్యం, నేష నల్ మహాసభ పార్టీ తరుపున పట్టు పోగుల పవన్‌కుమార్, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున అవ్వారు మల్లికార్జున, పులివెందుల పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున జి.రామేశ్వరరెడ్డి, పులి వెందుల వైసిపి అభ్యర్థిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బిఎస్‌పి తరు పున బెల్లం ప్రవీన్‌కుమార్, జయభారత్ నేషనల్ పార్టీ తరుపున డి.రవిశంకర్, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున పాముల బ్రహ్మానందరెడ్డి, ఇండిపెండెంట్‌గా బండి రమేశ్వర్‌రెడ్డి, వైసిపి తరుపున మూలే సుధీర్‌రెడ్డి, వైసిపి తరుపున మూలే క్రాంతిప్రియ, ఇండిపెండెంట్‌గా పి.ఆర్. ప్రమోద్‌కుమార్, ఇండిపెండెంట్‌గా సగబాల రామాంజమ్మ, తిమ్మారెడ్డి వెంకటసుబ్బారెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసెంబ్లీకి కాంగ్రెస్ తరుపున షేక్ అల్లాబక్ష్ తరుపున చాంద్‌బేగం, రాజంపేట అసెంబ్లీ స్థానానికి జైభీంరావ్ భారత్ పార్టీ తరుపున దుగ్గినపల్లి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున పూల విజయభాస్కర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పూల విజయభాస్కర్, సమాజ్‌వాదీ పార్టీ తరుపున నగరిపాటి విజయకుమార్, ఇండిపెండెంట్‌గా ఓబిలి సుబ్రమణ్యం, పీలేరు అసెంబ్లీకి కాంగ్రెస్ తరుపున బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మదనపల్లి అసెంబ్లీ స్థానానికి వైసిపి తరుపున నిస్సార్‌అహ్మద్, ఇండిపెండెంట్లుగా ఎన్.పి.మణిశంకర్, వి.ఉమాదేవి, వి.నరసింహనాయక్ నామినేషన్ దాఖలు చేశారు.

మాధవి నామినేషన్‌కు తరలి రావాలి

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పిలుపు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో ఈనెల 13న నిర్వహించే ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధిస్తుందని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి గ్రాఫ్ రోజు రోజుకూ పెరుగుతూ ఉందని చెప్పారు. 25న నామినేషన్లు ముగిసిన అనంతరం వైసిపి ఖాళీ అవుతుందని తెలిపారు. ఈనెల 24న ఉదయం 11.04 గంటలకు టిడిపి కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు. తమ నివాసం నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, దీనిని నివారించుకునేందుకు రకరకాల ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సిఎం జగన్ కు పుల్ల గుచ్చుకుంటే చంద్రబాబుపై నిందలు వేశారని విమర్శించారు. షర్మిలకు అప్పు ఇచ్చినట్లు జగన్ డాక్యుమెంట్లు సృష్టించడం దారుణమని చెప్పారు. ఈనెల 27, 28న ఎన్డీ, ఎన్డీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి శూన్యమని చెప్పారు. నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేసి ప్రజలను కరువు పరిస్థితుల్లోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో వారానికి ఒక్కసారి మంచినీరు వస్తున్నాయని, ఈ దుస్థితికి కారణం సిఎం జగన్, డిప్యూటీ సిఎం అంజాద్ బాషా కారణమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని విభజించింది కాంగ్రెస్ అని విమర్శించారు. ఎన్నికల్లో దోచుకున్న డబ్బును వెదజల్లి ఓట్లు కొనుగోలు చేసేందుకు వైసిపి సిద్ధమైందని చెప్పారు. 20 సంవత్సరాలుగా టిడిపికి సీట్లు రావడం లేదని, ఈసారి మాధవికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను పూర్తిచేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలకు టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, శివ కొండారెడ్డి, తిరుమలేశు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకొస్తే దేశం బాగుపడుతుంది

బిజెపికి పగ్గాలు ఇస్తే దేశం నాశనం అవుతుంది
జగన్‌ను నమ్మి మోసపోయాను
కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్

ప్రజాశక్తి - కడప

దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం, ప్రజల భవిష్యత్తు ఎంతో బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపికి పగ్గాలు ఇస్తే దేశం నాశనం అవుతుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, వైసిపిని నమ్ముకుంటే మోసపోతారన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో బిజెపిని, వైసిపిని తరి మికొట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి, దీవించి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిసిసి చీఫ్ షర్మిల కడప ఎంపీగా పోటీ చేస్తున్నారని, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీను చేస్తున్నామని తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2011లో వైసిపిలో తాను జగన్ను నమ్మి చేరానన్నారు. 2000 నుంచి వైఎస్ కుటుంబానికి విధేయుడిగా ఉన్న తనకు 2009లో టికెట్ దక్కదు లేదన్నారు. ఈ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఒక్కసారి కూడా తనకు న్యాయం చేయాలన్న ఆలోచన ఆయనకు రాలేదన్నారు. వైసిపిని, జగన్‌ను నమ్ము కుంటే మోసపోక తప్పదని భావించి షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సిఎఎ బిల్లుకు పార్లమెంటులో వైసిపి ఎంపీలు మద్దతు ఇచ్చారన్నారు. రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తే జగన్మోహన్ రెడ్డికి త్వరలో జరగబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్పాల న్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం మైనా ర్టీలకు, క్రిస్టియన్ మైనార్టీలకు, అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలకు ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అలీ ఖాన్, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంవిజయ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షులు సుజాత రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని మహానందిపల్లిలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సింగల్ విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డిని సోమవారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, మండల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ వైసిపిలో కార్యదీక్ష పట్టుదల కలిగిన వ్యక్తి పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి అని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఆయనకు ఇలా జరగడం బాధాకరమని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, జడ్‌పిటిసి అంకన గురివిరెడ్డి, ఎంపిపి బోధన బోయిన నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ చిత్త, రాజశేఖర్ రెడ్డి, బూత్ కన్వీనర్లు ఖాతా సుబ్బారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

కలసపాడు : మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 2023-24 ఏడాదిలో అత్యున్నత ప్రతిభను సాధించిన విద్యార్థులకు సోమవారం కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చిత్తా ప్రభావతి సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో ఐఐటి ఫౌండేషన్‌తో చక్కటి విద్యనందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరాభిమానాలు పొందుతున్న విద్యా సంస్థ సెయింట్ ఆంటోనీస్ పాఠశాల అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరమూ ఉత్తమ ఫలితాలతో ముందుకు నడిపిస్తున్న అధ్యాపక బృందానికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం కోసం మళ్లీ జగన్ రావాలి : వైసిపి

ప్రజాశక్తి- వేంపల్లె

రాష్ట్రంలోని జనం కోసం మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని వైసిపి నాయకులు వైఎస్ యువరాజ్ రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాటిమాకులపల్లె, మిట్టపల్లె, కత్తులూరు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైసిపి ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి, కత్తులూరు సర్పంచ్ పావని, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, బైఐపురెడ్డి, శేఖర్ రెడ్డి, ఖదీర్, ఎంపిటిసి పంగా కళ్యాణి, హబీబుల్లా, ఖదీర్, బిఎస్ షెక్షావలి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణయ్య, రామగంగిరెడ్డి, సోమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే

ప్రజాశక్తి -ఒంటిమిట్ట

శ్రీకోదండరామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జగదభిరాముని కల్యాణానికి టిటిడి ఇఒ ధర్మారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు సమర్పించారు. టిటిడి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా కల్యాణ కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. తరువాత వారికి ఆలయ విశిష్టత, రామలవారి ప్రాశస్త్యం, సీతారాములకు చేయించిన బంగారు ఆభరణాల గురించి వివరించారు. శ్రీసీతారాముల విగ్రహాల శిరముపై జీలకర్ర, బెల్లం పెట్టారు. ఈ మహాద్భుత సన్నివేశాన్ని వేదపండితులు ప్రజానీకానికి చూపించి సీతమ్మ వారి మెడలో మాంగళ్యసూత్రాన్ని ధరింపజేశారు. ఈ మహాద్భుత దృశ్యాన్ని చూసి తరించేందుకు విచ్చేసిన భక్తులు జైశ్రీరామా అనే రామనామ స్మరణతో కల్యాణ వేదిక, కోదండరామాలయ పరిసర ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తలంబ్రాల కౌంటర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. ఏకశిలానగరిలో కోదండరాముడి కల్యాణానికి కార్యక్రమంలో ప్రత్యేక సిఎస్‌లు కరికాలవల్లన్, ఎస్.ఎస్.రావత్, ప్రిన్సిపల్ సెక్రటరీ గిరిజ శంకర్, వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఉప లోకాయుక్త రజని, జిల్లా జడ్జి శ్రీదేవి, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, తదితరులు పాల్గొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం రాత్రి గజవాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. ఉదయం శివధనుర్బాలంకారంలో రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది.

పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు సమర్పణ

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామికి తిరుమల శ్రీవారు రూ.31 లక్షల విలువగల సుమారు 512 గ్రాముల బంగారు ఆభరణాలు, 14 కిలోల వెండి పూజా సామగ్రి, పట్టు వస్త్రాలు కానుకగా పంపారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆలయానికి అందజేశారు. ఆలయం ఎదుట ఆభరణాలు, పట్టు వస్త్రాలకు అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వీటిని ఇఒ ఊరేగింపుగా ఆలయంలోకి తీసుకుని వెళ్లి అర్చకులకు అందజేశారు. కోదండరామాలయంలోని మూల మూర్తికి, ఉత్సవ మూర్తులకు రెండు లక్ష్మీ పతకాలు, రెండు పేటల నవరత్న పూసల హారము, బంగారు పతకము కలిగిన ముత్యాల హారము శ్రీవారి ఆలయం నుంచి వచ్చాయి. అదేవిధంగా రెండు వెండి పంచముఖ దీపస్తంభములు, ఐదు వెండి గిన్నెలు, ఒక వెండి తట్ట, ఒక ఉద్దరిని కూడా అందింది. అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలను దర్శించి, సీతారాముల పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, డిప్యూటీ ఇఒ నటేశ్ బాబు, విజిఒ బాలిరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అరబిందో ప్రతినిధులు

పీలేరులో అరబిందో వారి చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో అరబిందో వారి చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎపి మాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయక్‌రెడ్డి తెలిపారు. ఎపి మాస్ సంస్థ నడుపుతూన్న పీలేరు రైతు ఉత్ప త్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ పీలేరులో నాలు గు చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు పీలేరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి, గ్రామ పంచాయతీ కార్యాలయం, క్రాస్ రోడ్డులోని పోలీస్ చెక్ పోస్టు, ఎల్లమంద క్రాస్‌లలో పీలే రు పట్టణంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భార్గవి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బోధి షావలి, సిఇఒ ప్రత్యూష, పూజిత పాల్గొన్నారు.

మెడికల్ రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

మెరుగైన సేవలు అందించాలి : డిఎంహెచ్ఒ కొండయ్య

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగు లకు సత్వర మెరుగైన సేవలు అదిం చాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బం దికి డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య సూచిం చారు. సోమవారం కోనంపేట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్ప త్రిలో మందుల పంపిణీ, ల్యాబ్ పరీక్షలు విధా నాలు, ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రోగులు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సేవలు గురించి రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహె చ్ఒ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు సత్వర మెరుగైన సేవలు అందిం చా లని, రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహిం చేది లేదని, కఠన చర్యలు తీసుకుంటామని తెలి పా రు. వడదెబ్బ గురించి, నివారణ చర్యలు పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చాల ని సిబ్బందికి సూచించారు. ఆస్పత్రికి వచ్చే గర్భి ణులు కాన్పులు ఆస్పత్రి లోనే జరిగేలా చూడా లని, కాన్పుల సంఖ్య పెంచాలని సూచిం చారు. కార్యక్రమంలో డాక్టర్ సిద్దయ్య పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన

పెద్దమండ్యం : మే 13 జరుగుతున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియె గినసుకోవాలని సెక్టార్ ఆఫీసర్ మనోహర్ పేర్కొన్నారు. సి.గొల్లపల్లి పంచాయతీ లోఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్ర మాన్ని బండిపురెడ్డిగారిపల్లి పరిధిలో నిర్వహించారు.కార్యక్రమంలో బిఎల్ఒలు, ఎఎంయం, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఎస్‌హెచ్‌జి లీడర్ పాల్గొన్నారు.

హోరాహోరీగా పార్టీల ప్రచారాలు

ప్రచార కార్యక్రమంలో కొరముట్ల శ్రీనివాసులు

సంక్షేమ పథకాలు చూసి ఆదరించండి :'కొరముట్ల'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు చూసి ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని ప్రస్తుత ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కోడూరు మండలంలోని ఓబనపల్లెకు చెందిన చెందిన వైసిపి నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, కస్తూరి ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో దళితవాడ, ఎర్రమిట్ట, ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొర ముట్ల మాట్లాడుతూ జగనన్న పేద ప్రజలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందని ఆ పథకాలే తమ విజయానికి నాంది పలు కుతాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, సిద్దయ్య, జడ్‌పిటిసి రత్నమ్మ, ఉపేంద్ర, సర్పంచ్‌లు డి.చంద్రశేఖర్, రామకృష్ణ, సుబ్రమణ్యంరాజు, గోపి, యజ్ఞం చంద్రశేఖర్, సుబ్బరామరాజు, రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి మహేశ్వర్ రెడ్డి, శంక రయ్య, కనుపర్తి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ముక్కా వరలక్ష్మిని సన్మానిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, తనయుడు సాయివికాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం కోడూరు పట్టణంలోని పాత బజార్ లోని ,1, 2వ వార్డులలో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా విధ్వంసం, దోపిడీ, భూకబ్జాలు పెరిగిపోయాయని అనాూఉ. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పరిశ్ర మలు రావాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్న కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డి

టిడిపి ఇంటింటి ప్రచారం

రామపురం : టిడిపి నాయకులు కార్యకర్తలు జన సందోహం మధ్య మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని కర్ణపు వాండ్లపల్లి, పాత రామాపురం. దళి తవాడ, కొత్తపల్లి, బిసి కాలనీ, నల్లగుట్టపల్లి కస్బా గ్రామాలలో సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయనకు పూలమాలలతో మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారంలో తాము రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరంరామాపురంలో మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ మద్ది రేవుల రమేష్‌రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భాగంగా ఏ పార్టీ నాయకులు గానీ ప్రచారం చేసుకోవొచ్చుననిఅన్నారు. అధికార దర్పముతో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, వైసిపి నాయకులు టిడిపి నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని అన్నారు. టిడిపి కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటానని భరోసానిచ్చారు.

నల్లగుట్టపల్లిలో100 కుటుంబాలు టిడిపిలో చేరిక

మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామంలోని కర్ణపు వాండ్లపల్లి, పాతరామాపురం, దళితవాడ, కొత్తపల్లికస్బా, బిసి కాలనీ గ్రామాలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్లగుట్టపల్లిలో 100 కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి టిడిపి పార్టీలో చేరారు. కార్యక్రమమలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిలేవుల రమేష్‌రెడ్డి, ఎస్.అంజనారెడ్డి, రవికుమార్ రెడ్డి సిలికాంపల్లి బ్రదర్స్ శివారెడ్డి, డాక్టర్ శీను, దేరంగుల శీను, మోపురి గోవిందరెడ్డి, రామోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో షాజహాన్‌బాషా, టిడిపి నాయకులు

ఆరు గ్యారంటీలు అమలు

రామసముద్రం : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహన్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని అరికెల, మానేవారిపల్లి , రాగిమాకులపల్లి పంచాయతీలలో మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మదనపల్లె అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది ఉమ్మడి పార్టీనేనని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళు తుందని అన్నారు. ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ వైసిపి నేత గౌనివారిపల్లె రెడ్డెప్పరెడ్డి టిడిపిలో చేరారు. ఈసంద ర్భంగా రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ షాజహాన్‌బాషా గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు అతను ప్రజా రంజక పాలన అందించారిని అన్నారు. అతని పారదర్శక పాలనపై తనకు నమ్మకం ఉందని,షాజహాన్ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాజంపేట కార్యాలయ కార్యదర్శి పూల మురళి, పెంచుపాడు స్వామి, సంగంహరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు, మాజీ జడ్‌పిటిసి శివశంకర్, కొండూరు నారాయణరెడ్డి రాజేష్, చిన్ను స్వామి, ప్రశాంత్ టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కవితమ్మ ఎన్నికల ప్రచారం

బి.కొత్తకోట : మండల పరిధిలోని ముదివేడు సచివాలయ పరిధిలోని కడప క్రాస్, బలప్పగారి పల్లి, అడవిపల్లి, దీనిమీదపల్లి, బద్దిపల్లి, కృష్ణారెడ్డిగారిపల్లి, తూర్పు దళితవాడలో యనమ లవారిపల్లి, వన్యంరెడ్డిగారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైసిపిని ఆదరించాలన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన తన భర్త పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి ని ఆశీర్వదించాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపిడిఒ, తహశీల్దార్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడిఒ షాలెట్, డిప్యూటీ తహశీల్దార్ తపస్విని అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుంచి తవళం క్రాస్ రోడ్డు, నిమ్మనపల్లి బస్టాండు వరకు మండల మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య నిర్మాణంలో తమ ఓటు హక్కు ద్వారా భాగస్వాములు అవుతారని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు ఒక ఆయుధం లాంటిదని, రాష్ట్ర, దేశ అభివృద్ధికి పునాదులను ఓటు హక్కు ద్వారానే నిర్మించాలన్నారు. మే 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే సిద్ధం చేశామని అన్నారు. కేంద్ర సాయుధ బలగాలతో పోలింగ్ కేంద్రాలను నిత్యం పర్యవేక్షిస్తున్నారని, పోలింగ్ రోజున కూడా భారీ బందోబస్తు మధ్య ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును దుర్వినియోగం కాకుండా, నిర్భయంగా ఓటు వేసి వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం రజనీ కుమారి, సంఘమిత్రలు, మహిళా సంఘ సభ్యులు, విఆర్‌ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

నీటి ట్యాంకులపై రాజకీయ నేతల చిత్రాలు

- ఎన్నికల కోడ్ వర్తించదా?

ప్రజాశక్తి-వీరబల్లి

నీటి ట్యాంక్‌పై ఉన్న రాజకీయ నేతల పోస్టర్లు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. గ్రామాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు, చిత్రాలు దర్శనమిస్తూ ఉన్నా యి. పెద్ది వీడులో ఇటీవల జరిగిన వైసిపి ప్రచారంలో భాగంగా కరపత్రాలు పం పిణీతో పాటు స్టిక్కర్ల ను కరిపించారు. సంఘ ంవారిపల్లి పం చాయతీ బిసి కాలనీలో రోడ్లపైనే స్టిక్కర్లు దర్శనం ఇస్తున్నాయి. ఎన్నికలు కోడ్ అమలులో ఉన్న ఇలాంటి కనిపిస్తుండడంతో సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారంటూ పలువురు పేర్కొంటున్నారు.

దివ్యతేజ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-రాయచోటి

పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని దివ్యతేజ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎస్‌సి ఫలితాలలో దివ్యతేజ విద్యాసంస్థలు వంద శాతం ఫలితాలు సాధించారని అన్నారు.తమ పాఠశాల చెందిన జి.దివ్యశ్రీ, ఎస్.ఫక్రిఫైజా 593 సాధించగా, కె.శ్రీభవాని 589, జాహ్నవి 588, డి.సోని 584, శివబవ్యతేజ 583 మార్కులు సాధించారని అన్నార. మంచి మార్కులు విద్యార్థులను అయన అభినం దించారు.


ఎస్.ఫక్రిఫైజా(593) జి.దివ్యశ్రీ(593)

ప్రయివేట్ పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-కలికిరి :

పది పరీక్షా ఫలితాల్లో కలికిరి మండలంలోని ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రాయలసీమ పవన్ సాయి 587 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానాన్ని సాధించారు. అలాగే నితీష్ కుమార్ రెడ్డి 566, మొహమ్మద్ 554 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన సైమ 580 మార్కులతో మండలంలో రెండవ స్థానం సాధించగా గురు హర్షవర్ధన్ 561, మహమ్మద్ థౌశిఫ్ 558 మార్కులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఆఫ్రాఖనం 576 మార్కులతో మూడో స్థానం సాధించగా జె లికిత 571, ఎండి నాజర్, సీఎం సోయబు ఉమ్మడిగా 570 మార్కులు సాధించారు. సిద్ధార్థ ఇఎం హైస్కూల్‌కు చెందిన 575 మార్కులతో, ఎల్.అరవిందనాయుడు నాలుగో స్థానాన్ని సాధించగా వి.కార్తీక్ 564 మార్కులు, పి.పవన్ 554 మార్కులతో పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించిన్నట్లు కరస్పాండెంట్ సుధానందరెడ్డి తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల కరస్పాండెంట్లు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

'సిల్వర్ బెల్స్' విద్యార్థుల విజయ పరంపర

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయ పరంపర కొనసాగుతోందని కరస్పాండెంట్ ఎం.వి.కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాలలో టి.షాలిని592, కె.షణ్ముఖ ప్రియా 587, టి.హారిక. 578, కె.ఉష 575, సి.కావ్య 574, కె.పార్థిని 573, హెచ్.యామిని ప్రియా 572 మార్కులతో ఉత్తమ ఫలి తాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రాహుల్, విజయలక్ష్మి,ఉపాధ్యాయులు అభినందించారు.

బాలికలదే పైచేయి

ప్రజాశక్తి-పెద్దమండ్యం :

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో బాలికలే పైచేయి సాధించారు. మండలంలో మొత్తం 398 మంది విద్యార్థులు పరీక్షలు హాజర ుకాగా ఇందులో 367 మంది ఉత్తీర్ణత సాధించారు, మండలంలో కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం.రేణుక 567 మార్కులు మొదటి స్థానంలోనూ, సల్మా 564 మర్కులు, హైస్కూల్ కలిచెర్ల, ఎం.మల్లికార్జున జడ్‌పి హెచ్ఎస్ హైస్కూల్ పెద్దమండ్యం 564 లో రెండో స్థానంలోనూ, వంశీకృష్ణ జడ్‌పిహైస్కూల్ కలిచెర్ల , 563 మార్కులు మూడో స్థానంలోనూ ర్యాంకులు సాధించారు. ఎల్లం వారి పల్లి జడ్‌పి హెచ్ఎస్ హైస్కూల్లో 33 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణతసాధించారు. కలిచెర్ల తెలుగు 125 మంది విద్యార్థులు 120 మంది విద్యార్థులు ఉత్తీర్ణతసాధించారు. పెద్దమండ్యంలో 56 మంది విద్యార్థులకు 47 మంది, వెలిగల్లు 24 మంది 22 మంది, ఎపి మోడల్ స్కూల్‌లో 92 మంది కానీ 86 మంది, కస్తూర్బా గురుకుల పాఠశాల సిద్ధవరం 38 మంది గాను 37 మంది ఉత్తీర్ణతసాధించారని ఎంఇఒ మనోహర్ తెలిపారు.

ఎం.రేణుక (567)

ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన 'పది' విద్యార్థులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అత్యధిక మార్కు లతో ఉత్తీర్ణులై వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, నారాయణలు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, జడ్‌పిహైస్కూల్ (తెలుగు), జడ్‌పిహెచ్ఎస్ రెడ్డివారిపల్లి, బాలినాయునిపల్లి, జడ్‌పిహెచ్ఎస్ (ఉర్దూ), కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంకు చెందిన 310 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 267 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని పి.ఫలిసా అజ్మ 579 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, పి.రెడ్డి శ్రీ 577మార్కులతో, ఎం.జస్మిత 575 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. నాలుగవ స్థానంలో నిమ్మనపల్లె జడ్‌పి హైస్కూల్(తెలుగు) విద్యార్థిని ఎస్.శ్రావ్య 568 మార్కులతో, కే.శ్రావణి 566 మార్కులు సాధించారు. జడ్‌పి హైస్కూల్ రెడ్డివారిపల్లి కు చెందిన ఎల్.హేమశ్రీ 560 మార్కులు సాధించారు. మండలంలో మొదటి మూడు స్థానాలను రెడ్డివారిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థినిలు కైవసం చేసుకున్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఇఒలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీఖాన్, రమేష్, భవాని శైలజ, కెఎస్ఎన్ మూర్తి, ముని వెంకటమ్మ, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో సమూలమైన మార్పులు చేయడం వలన విద్యార్థులకు మంచి విద్యను ఉపాధ్యాయులు అందించ గలుగుతున్నారని అన్నారు. అందుకు నిదర్శనంగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడమే అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తు న్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి మంచి విద్యను అందించాలని కోరారు.

పి.ఫలిసా అజ్మ (579) పి.రెడ్డి శ్రీ(577) ఎం.జస్మిత(575) ఎస్.శ్రావ్య (568)

మండలం టాపర్‌గా తమన్నా

బి.కొత్తకోట : బి.కొత్తకోట జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.తమన్నా పదో తరగతి పరీక్షల్లో మండల మొదటి ర్యాంక్ సాధించినట్లు ఎంఇఒ రెడ్డిశేఖర్ తెలిపారు. తమన్నా 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఎంత అభివృద్ధి అయ్యాయో అనడానికి ఇది నిదర్శనమని ఆయన తెలిపారు.


తమన్నా (594)

ప్రభుత్వ పాఠశాలల్లో విరిసిన విద్యా కుసుమాలు

కలికిరి : పది పరీక్ష ఫలితాల్లో పాఠశాలను విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ఉత్తమ ఫలితాలం సాధించారు. జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న జి.వి. హేమశ్రీ, ఎల్.సింధు 579 మార్కులతో మండలంలో మొదటి స్థానం సంపాదించగా, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి రుబీనా 576 మార్కులతో రెండవ స్థానం సాధించింది. జడ్‌పి బాలికోన్నత పాఠశాలలో 550 మార్కులకు పైగా ఐదు మంది ఉత్తమ ఫలితాలు సాధించిన్నట్లు ప్రధానో పాధ్యాయురాలు జయమ్మ ఆనందం వ్యక్తం చేశారు. జడ్‌పి హైస్కూల్ తెలుగు మహల్‌లో 549, ప్రభుత్వ బాలుర హై స్కూల్లో 542 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో 78 శాతంతో విద్యార్థులు ఉత్తీర్ణులై నట్లు ఎంఇఒ కరీముల్లా తెలిపారు.

జి.వి.హేమశ్రీ(579) ఎల్.సింధు(579)

సత్తాచాటిన ఆదర్శపాఠశాల విద్యార్థులు

రామాపురం : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్ గా ఆదర్శ పాఠశాల విద్యార్థి భవానిశంకర్ 574 మార్కులు సాధించాడు. ద్వితీయ స్థానంలో కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థిని లిఖిత 562మార్కులు సాధించింది తృతీయ స్థానంలో శ్రీమన్నారాయణ పాఠశాల చెందిన అరవింద్ 546 మార్కులు సాధించి విజయం సాధించినట్లు ఎంఇఒ రామకృష్ణుడు తెలిపారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 14 పాఠశాల నుంచి 349 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా అందులో 261 మంది పాసయ్యారని, 88 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు.

భవాని శంకర్(574)

ప్రభుత్వ పాఠశాలల హవా

పుల్లంపేట : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో పరీక్షకు 412 మంది విద్యార్థులు హాజరవ్వగా 381 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు ఎంఇఒలు చక్రధర్ రాజు, నాగతిరుమలరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 92.5 అయినట్లు తెలిపారు. మండలంలో టాపర్‌గా ఆదర్శ పాఠశాలకు చెందిన ఎం మౌనిక 582 మార్కులు, రెండవ స్థానంలో శ్రీ ప్రత్యూష స్కూల్‌కి చెందిన సి ప్రవీణ్ 576 మార్కులతోనూ, మూడవ స్థానంలో శ్రీ ప్రత్యూష స్కూల్ నుండి శ్రీ ప్రార్థన 572 మార్కులతో, నాలుగో స్థానంలో కస్తూర్బా పాఠశా కి చెందిన సమితశ్రీ 570 మార్కులతోను నిలిచారని తెలిపారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బావికాడపల్లి, కస్తూరిబా పాఠశాల, ఆదర్శ పాఠశాల, బిపి శేషయ్య సంస్కృత పాఠశాల, శ్రీ ప్రత్యూష హైస్కూల్, శ్రీ శాంతినికేతన్ పై స్కూల్, శ్రీ శివపార్వతి బాలికల హై స్కూల్ తదితర పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిఆపరు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

ఎం.మౌనిక (582)

విద్యార్థినికి తీపి తినిపిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రేణుకదేవి

మండల టాపర్‌గా శ్రీసాయి విద్యాలయ విద్యార్థిని

రాజంపేట అర్బన్ : పది పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి విద్యాలయ కు చెందిన సి.దేవాన్షి 596 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచింది. కార్పొరేట్ పాఠశాలలను అధిగమించి టాపర్‌గా నిలవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వి రేణుకదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినికి స్వీట్లు తినిపించి అభినందించారు.

చిరుద్యోగి ఇంట వికసించిన విద్యా కుసుమం

బి.కొత్తకోట : చిరుద్యోగి ఇంట విద్యా కుసుమం వికసించింది. పిటిఎం మండలం,టి.సదుం తపాలాశాఖ కార్యాలయంలో హరిబాబు చిరుద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆయన కుమార్తె జక్కల దీప్తి తిరుపతిలోని నారాయణ విద్యాసంస్థ నందు చదివి పదవ తరగతి పరీక్షలకు హాజరైంది. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకుగాను 589 మార్కులు సాధించినట్లు దీప్తి తల్లిదండ్రులు జక్కల లక్ష్మి,జక్కల హరిబాబు తెలిపారు. తమ కుమార్తె ఉత్తమ మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. హరిబాబుకు సహచర ఉద్యోగులు పిటిఎం ఎస్‌పిఎం రెడ్డిశేఖర్, పోస్టాఫీస్ సిబ్బంది తెలిపారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ సేతు

విజయాలకు వారధి 'విజయభారతి'

మదనపల్లి: విజయాలకు విలువలకు వారధి విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని విసికె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటియం శివప్రసాద్ అన్నారు.పదవ తరగతి ఫలితాల్లో విజయభారతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలవడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది స్టేటు,జిల్లా పట్టణ ర్యాంకులు విజయ భారతిస్కూల్ కు కొత్త ఏమి కాదన్నారు .ఇక్కడ విలువలు నేర్పించే గొప్ప విద్యాలయం విజయభారతి అన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థాయిలో ఉండడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులు కృషి విద్యార్థులు పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ సేతు మాట్లాడుతూ ఏడాది పది ఫలితాల్లో యాస్మిన్ 594/600 తోపాటు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 77 మంది తెలుగులో 100 శాతం మార్కు సాధించిన విద్యార్థులు ఆరుగురు గణితంలో 100శాతం, 13 మంది సోషియల్ 100 శాతం సాధించారని అన్నారు. ఈ ఫలితాలు సాధించిన చిన్నారులకు వారికి పాఠాలు నేర్పిన బోధనా సిబ్బందికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏడాది మా విద్యాసంస్థ ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడం ఫలితాల్లో మా విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడం సహజమేనని అన్నారు. ప్రతి ఏడాది ఫలితాల్లో కార్పొరేట్ ధీటుగా విలువలతో కొన్ని విద్య అందిస్తూ సమాజానికి ఉత్తంపూర్ అందించడం మా లక్ష్యం అన్నారు.

పది ఫలితాల్లో బాలికల హవా

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని చింతపర్తి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు హెచ్ఎం రెడ్డెప్పరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ విద్యాజ్యోతి చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్ విద్యార్థిని కె.దీక్షిత 578 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్ తెలిపారు. గండబోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మిస్బా తస్నీమ్ 576 మార్కులతో మండల మూడవ స్థానంలో నిలవగా, స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని షర్మిల 561 మార్కులు సాధించి మండల నాల్గో స్థానంలో నిలవగా, స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎంటిఎస్ లక్ష్మీ ప్రియ 551 మార్కులు, కొత్తమంచూరు జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన నజీన్ రుక్సర్ 543 మార్కులు సాధించినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు. మండలంలో మొత్తం 549 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 453 మంది విద్యార్థులు పాస్ కాగా, 96 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని తెలిపారు.

ఉత్తమ సాధించిన కీర్తన, దీక్షిత, మిస్బా తస్నీమ్

'పది'లో మెరిసిన ఆణిముత్యాలు

'విజేత' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఖాజీపేట

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక మైదుకూరు రోడ్డులోని విజేత పాఠశాలకు చెందిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి వందశాతం ఫలితాలు సాధించారు. హరీశ్వర్ 595, ప్రణవి 589, యస్వంత్ 585, జయశ్రీ 585 మార్కులు సాధించారు. ఇంకా పొణ్యం యశ్వంత్ 584, శృతి 583 మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోష వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు.

'గురుకుల్ విద్యాపీఠ్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గురుకుల్ విద్యాపీఠ్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల యాజమాన్యం కెవిఆర్ చైర్మన్ ఎ.వెంకటేశ్వర్లు, సిఇఒ ఎ.ఎల్.వివేకానంద పేర్కొన్నారు. మాధురి 584, దీపిక 583, ఉస్నాన్ 583, కె. దీక్షిత రెడ్డి 582, ఒ. లక్ష్మి నరసింహ 582 మార్కులు సాధించారని చెప్పారు. విద్యార్థులను యాజమాన్యంతో పాటు ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, ఉపాధ్యాయులు అభినందించారు.

'గౌతమ్' విజయకేతనం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ పాఠశాల నుంచి 157మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 154మంది ఉత్తీర్ణులై 98.09 శాతం ఫలితాన్ని సాధించారు. ఇస్రామీన్, బి.వెంకటరాకేష్ 583 మార్కులు తెచ్చుకున్నారు. జి.భవిష్య 582మార్కులు, ఏ.వి.ఎన్. వరుణ్య, కె.జెస్సీనా 580 మార్కులుసాధించారు.550పైగా 52 మంది , 94 మంది విద్యార్థులు 500 కు పైబడి మార్కులు సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కరెస్పాండెంట్ టి.సుధీర్ డైరెక్టర్ డా.టి.యం. సి.నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

'సెయింట్ ఆంటోనీస్' విజయదుందుభి

ప్రజాశక్తి-కలసపాడు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విజయ దుందుభి మోగించింది. వెంకటసాయి 600 మార్కులకు గాను 592, బి. విష్ణు 587 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. 500కు పైగా 34 మంది విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించారు. వీరి తల్లిదండ్రులను, పాఠశాల అధ్యాపక బృందాన్ని యాజమాన్యం ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎం.వి. సాయి సుధీర్ కుమార్‌రెడ్డి

'సాయిబాబా' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కడప అర్బన్

పదో తరగతి ఫలితాల్లో సాయిబాబా విద్యార్థులు విజయభేరి మోగించారని సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎం.వి. సాయి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. షేక్. మొహమ్మద్ సిద్ధిక్ 593/600, మంచా వెంకట సాయి యశ్వంత్ 592, పోలు గీత 591 కుటాగుల్లా ప్రణయ్ భాస్కర్ రెడ్డి 591 మార్కులు సాధించాలని పేర్కొన్నారు. 590 మార్కులకు పైగా నలుగురు విద్యార్థులు, 580 మార్కులకు పైగా పదిమంది విద్యార్థులు, 550 మార్కులకు పైగా 47 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా 80 మంది విద్యార్థులు మార్కులు సాధించారని చెప్పారు. ఇంతటి ఘన విజయం సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందానికి, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.వి. శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హెలెన్ కెల్లర్'బధిర విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో హెలెన్ కెల్లర్ బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ డాక్టర్ పి. దౌలత్ ఖాన్, ప్రిన్సిపల్ మసూదా బేగం తెలిపారు. ఆరుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. జి.షరీఫ్, ఐ.అనూష ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారని చెప్పారు.

పదవ తరగతి ఫలితాలలో శ్రీ వివేకానంద విజయకేతనం

మండల స్థాయిలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి- సింహాద్రిపురం

పదవ తరగతి ఫలితాల్లో శ్రీ వివేకానంద పాఠశాల విజయకేతనం ఎగురవేసింది. మండల స్థాయిలో 591 మార్కులతో కార్తీక్ నాయుడు ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల కరస్పాం డెంట్ ఖాదర్ వలీ, డైరెక్టర్ జాఫర్ వలి తెలిపారు. శ్రీలేఖ 586, దివ్య నిహారిక 586 మార్కులు సాధించారని చెప్పారు. నిడువెలగల సమీ పంలోని కస్తూరిబా పాఠశాలలో రష్మికకు 583 మార్కులు, గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యూష 581, హిమకుంట్ల జడ్‌పి హైస్కూల్ విద్యార్థి స్నేహలత రెడ్డికి 581, సింహాద్రిపురం జడ్‌పి హైస్కూల్ విద్యార్థి రాధికకు 581 మార్కులు సాధించినట్లు ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

చెన్నూరు మండల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చెన్నూరు



స్థానిక కొండపేట గ్రామానికి చెందిన ఆర్ఆర్ పాఠశాల విద్యార్థి ఆర్. జగన్నాథరెడ్డి పదో తరగతి ఫలితాల్లో 583 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ టి.ఎం. పరమేశ్వరరెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. **రెండో స్థానంలో శ్రీరాహులు..** చెన్నూరుకు చెందిన ఆమంచి శ్రీ రాహుల్ 582 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచాడు. ఇతను కడపలోని బాల వికాస్ స్కూల్లో చదువుతున్నాడు. మంచి మార్కులు సాధించిన విజేతగా నిలిచిన రాహుల్ కు తల్లిదండ్రులు షర్మిల ,కళ్యాణ్ చక్రవర్తి ఉపాధ్యాయులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల హవా

ప్రజాశక్తి-దువ్వూరు

మండల పరిధిలోని మాచనపల్లెలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జడ్‌పి హైస్కూల్ విద్యార్థి జి సుమిత్ర 588 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం సాధించింది. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. గుడిపాడులో ఉన్న శ్రీ శంకరాచార్య హైస్కూల్ విద్యార్థి ముద్ద శివ హరినాథ్ రెడ్డి, కొడవలి వరలక్ష్మికి 586 మార్కులు సాధించారు. దువ్వూరులోని శ్రీ శిరిడి సాయి హై స్కూల్ విద్యార్థి భవ్యకు, 575 మార్కులు, మండలంలో గుడిపాడు జడ్‌పి హైస్కూల్ విద్యార్థి అశ్విని 572, పుల్లారెడ్డిపేట కస్తూర్బా హై స్కూల్ విద్యార్థి సృజన 567 మార్కులు సాధించారు. మండలంలో అమ్మాయిలదే హవా అని నిరూపించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

మండల టాపర్‌గా ఎపి మోడల్ పాఠశాల

ప్రజాశక్తి-కాశినాయన

మండల టాపర్‌గా ఎపి మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని డి. వెంకట హిందూ 571 మార్కులతో మండలంలో మొదటి ర్యాంకు సాధించారు అదే పాఠశాల చెందిన పావని రెండవ ర్యాంకు, శ్యాంకుమార్ 566 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. వరికుంట్ల కస్తూర్బా పాఠశాలలో 38 మంది పరీక్ష రాగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేర్సీ రాణి మాట్లాడుతూ ఎపి మోడల్ పాఠశాల పదో తరగతి ఫలితాల్లో 98.7 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. నరసాపురం జడ్‌పి హైస్కూల్ 89.9, వరికుంట్ల కస్తూరిబా 97.37 శాతం, ఇటుకలపాడు జడ్పీ హైస్కూల్ 85 శాతం, కోడిగుడ్లపాడు జడ్‌పి హైస్కూల్ 93.75 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ నిర్మల పేర్కొన్నారు.

90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ తెలిపారు .375 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 337 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. కస్తూర్బా బాలికల పాఠశాలకు చెందిన ఆర్. చందన 556/600 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ సాధికున్ 539 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, ఎస్ శ్రీ సాయి 538 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచిందన్నారు. **స్వామి వివేకానంద విద్యార్థుల ప్రతిభ**

మండల పరిధిలోని చిన్న గురువలూరు శ్రీ స్వామి వివేకానంద హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్.జస్వంత్ 566 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఎం.లక్ష్మీ హారిక 558, బి వెంకట హర్షిని 547 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

'నాగార్జున మోడల్ స్కూల్' విజయం

ప్రజాశక్తి - కడప అర్బన్



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని విద్యాసంస్థల చైర్మన్ ఎం. శివ శంకర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. ఆర్. సహన 593, టి.వెంకట దీపిక 592, ఎస్.నిఖిల్ 592, ఎస్ ఆఫ్రా ఐమన్ 591, బి.ప్రజ్ఞ 591, గీతిక నందన 590 మార్కులు సాధించారని పేర్కొన్నారు. 51 మందికి 580 కి పైగా మార్కులు, 230 మందికి 540 కి పైగా మార్కులు, 326 మందికి 500 పైగా మార్కులు వచ్చాయని చెప్పారు. పరీక్షకు హాజరైన వారిలో వందకు 58 మంది 90 శాతం మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ గౌస్‌పీర్

ఉత్తమ ఫలితాలు సాధించిన 'పీస్' విద్యార్థులు

పదవ తరగతి ఫలితాలలో మరియాపురంలో ఉన్న పీస్ స్కూల్ విద్యార్థులకు పది మంది విద్యార్థులకు పైగా 500 పై చిలుకు మార్కులు వచ్చినాయని, మిగతా విద్యార్థులందరు మొదటి శ్రేణిలో పాస్ అయ్యారని పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో అకడమిక్ సబ్జెక్టులతో పాటు, లూఘా, నాహు, తెరుసుల్ ఆలం, సర్ఫ్, తౌహీద్, దుఆ, స్పీచ్ ఆదాబ్ వంటి అరబిక్, అరబిక్ కన్వర్జేషన్ ఉంటుందని తెలిపారు. అందులో సయ్యద్ ఇస్మాయిల్ 560 స్కూల్ మొదటి ర్యాంక్, సయ్యద్ ఆలియా 553 రెండవ ర్యాంక్, షేక్. జువెరియా సదాఫ్ 547, పి. నూర ఖానం 547 మూడవ స్థానం లో నిలిచారని చెప్పారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు.

ప్రొద్దుటూరు డివిజన్ స్థాయిలో మొదటి స్థానం

ప్రజాశక్తి - ముద్దనూరు

'పది' పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తుమ్మలూరు.అజిత 590 మార్కులు సాధించి ప్రొద్దుటూరు డివిజన్ స్థాయిలో మొదటి స్థానం, జిల్లా స్థాయిలో 3వ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఉప్పర్లపల్లెకు చెందిన తుమ్మలూరు. అజిత 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. యామవరం గ్రామానికి చెందిన కంచం శివమణి 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఎంఇఒ నాగేశ్వర నాయక్ మాట్లాడుతూ మండలంలో 6 ప్రభుత్వ, 3 ప్రయివేటు పాఠశాలకు చెందిన 371 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 350 మంది ఉత్తీర్ణత సాధించారు. 94.34 శాతం ఉత్తీర్ణత చెందారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన 283 మంది విద్యార్థులకు గాను 263 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ప్రయివేటు పాఠశాలకు చెందిన 88 మంది విద్యార్థులకు గాను 87 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

'బాల వికాస్' విజయ పరంపర

ప్రజాశక్తి - కడప

పదవ తరగతి ఫలితాల్లో బాల వికాస్ స్కూల్ విద్యార్థులు విజయ పరంపర మోగించినట్లు స్కూల్ డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు తెలిపారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడంలో బాలవికాస్ ఎప్పటికీ ముందంజలోనే ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 155 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 151 మందికి ప్రథమ శ్రేణి, ఒకరు ద్వితీయ, శ్రేణి ముగ్గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారన్నారు. 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 128 మంది విద్యార్థులు ఉన్నట్లు స్కూల్ డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో పకీరుపల్లి వెంకట విశాల్ 593 /600, పి.బి.వి లోహిత 592 /600, పి రిహర్షిత రెడ్డి 589 /600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు శ్రమించిన ఉపాధ్యాయ సిబ్బందికి, సహకారం అందించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ హరిత చెప్పారు. వేంపల్లెలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు అయినట్లు చెప్పారు. పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రణవి 583, స్పందన 582, ధోరణిక 580, లతారెడ్డి 578, హర్షిణి 576, వర్షా 576, రాహిత్య 575, వర్షిత 571, ప్రవళిక 570, మార్కులు సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో సాధించడం సంతోషంగా ఉందన్నారు.

పాదరక్షలు పంపిణీ చేస్తున్న వైద్య బృందం

కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కుష్టువ్యాధిగ్రస్తులకు పంపిణీ లెప్రా ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పాదరక్షలు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పిహెచ్‌సి నల్లపురెడ్డిపల్లి, యుపిహెచ్‌సి భాకరాపురం, నగరిగుట్టలో అంగవైకల్యం కలిగిన 11మంది కుష్టువ్యాధిగ్రస్తులకు సూక్ష్మ కణ రబ్బరుతో తయారుచేసిన పాదరక్షలు పంపిణీ చేశారు. వీటిని వాడటం వల్ల అరికాళ్ల పగుళ్లు, గాయాల నుండి రక్షణ కలుగుతుందని అన్నారు. మెత్తని అనుభూతి కలిగి శరీర బరువును సమతుల్యంగా ఉంటుందని జిజిహెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. డాక్టర్, సౌజన్య, డాక్టర్ నవీన్, డిపిఎంఒ సుబ్బారెడ్డి, ఎంపిహెచ్ఇఒ సతీష్, ఐసిటిసి, టిబి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న డాక్టర్ ఎస్.ఎఫ్.బాషా

విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కోవాలి

ప్రజాశక్తి-వేంపల్లె

విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని మాజీ జడ్‌పిటిసి డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. సోమవారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్‌పిటిసి డాక్టర్ ఎస్ఎఫ్ బాషా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణ అనేది బాల్య దశ నుంచే విద్యార్థుల్లో ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రోత్సాహించడం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగి ఆలోచన శక్తి పెరుగుతుందని చెప్పారు. బాల్య దశ నుంచే విద్యపైనే ఎక్కువ శ్రద్ధ పెట్టే విధంగా విద్యార్థులకు తల్లిదండ్రులు సలహాలు ఇవ్వాలని కోరారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఉన్నత విద్యలో మాత్రమే గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించుకొనే వారు అన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రతి రోజూ పాఠశాలకు పంపించాలని కోరారు. చదువు పట్ల ఎవరూ అలసత్వం వహించ వద్దని సూచించారు. కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ అన్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముబీనా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పచ్చా చిన్న వెంగయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ గుర్రం పుల్లపునాయుడు ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద సేవా శ్రమం, అమగంపల్లి వద్ద గల బాలమ్మ సత్రం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం ఆనం దంగా ఉందన్నారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో పల్లపునాయుడు

పుడమిని కాపాడుకుందాం

ప్రజాశక్తి-వీరబల్లి

భూతాపం తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కల నాటి సంరక్షించు కోవాలని వీరబల్లి జడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్ పేర్కొన్నారు. సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. విద్యార్థులకు భూమిని సంరక్షించు కోవడానికి వ్యర్థ నుంచి రక్షించుకోవడం ఎలా అని విద్యార్థులకు వివరించారు. విద్యుత్ అవసరం లేనప్పుడు విద్యుత్ బల్బులను ఆర్పి వేయడం, వృక్షాలను అనవసరంగా కత్తిరించరాదన్నారు. విద్యుత్తును తగ్గించడానికి సిఎఫ్ఎల్ బల్బులు వాడాలన్నారు. సోలార్ ప్యానల్స్ వాడడం, పేపర్లను రెండు వైపులా వాడడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎనర్జీ క్లబ్‌లు ఏర్పాటు చేశారు. వ్యాసరచన పోటీలు, ఉపన్యాసంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆంగ్లభాష ఉపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.

జ్ఞానాంబికలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

మదనపల్లి : పేస్ స్వచ్ఛంధ సంస్థ, శ్రీ జ్ఞానాంబిక విద్యా సంస్థలు కలిసి మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, న్యూఢిల్లీ వారి సౌజన్యంతో ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 'పేస్' సంస్థ డైరెక్టర్ వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళి మనుగడకు, పర్యావరణానికి ప్లాస్టిక్ వ్యర్థాలు తీవ్ర హాని చేస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ ప్రభావంతో భూమిపై నివసిస్తున్న ప్రాణులన్నింటికి పెను ప్రమాదం పొంచి ఉన్నదని, తెలిపారు. మనం ప్రతి సంవత్సరం 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు ఉత్పత్తి చేయబడిన ఏడు బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలలో, 10 శాతం కంటే తక్కువ రీసైకిల్ చేయబడిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఈ నేలను, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలని, ప్రస్తుత పరిస్థితి ఇలానే కొనసాగితే భూతాపం మరింత పెరిగి, 2100 కల్లా భూమి మీద మానవుడు బ్రతికే పరిస్థితి ఉండబోదని పరిశోధనలు నొక్కి చెబుతున్నాయని అన్నారు. పేస్ సంస్థ నిర్వాహకుడు యం. ఉత్తమేశ్వర్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణం మరియు మానవ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని. ప్లాస్టిక్‌ను సరిగ్గా పారవేయనప్పుడు, అది జల మార్గాలు, మహాసముద్రాలలోకి చేరుతుందని , అది సముద్ర జీవులకు ముప్పు కలిగిస్తున్నదని, జంతువులు ప్లాస్టిక్ శిదాలలో చిక్కుకుపోతాయనిఅన్నారు. ఈ సందర్భంగా పట్టంలో విద్యార్థులతో ర్యాలీ, ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమిపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం అనే అంశంపై చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాలలో వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర, లెక్చరర్లు శ్రీరాములు, బి.రెడ్డెప్ప, యం.మునీంద్రాచార్యక్ శరత్‌నాయక్, రమ్య పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న ముఖ్య అతిథులు, ప్రిన్సిపల్ రమాదేవి

కడప అర్బన్ : ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు భూమిని ఎలా కాపాడుకోవచ్చు అని పోస్టర్ల ద్వారా తెలియచేశారు. తర్వాత భూమిని సంరక్షించుకునే భాధ్యత అందరిదీ అని తెలిపారు. భూమిని ఎలా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడి, మొక్కల్ని నాటడం ద్వారా కాపాడు కోవచ్చని ఓ చిరు నాటిక ద్వారా తెలిపారు. ఆ తరువాత భూమి సంరక్షణ పైన ప్రదర్శించిన నృత్య రూపకం ఆహుతులను అలరించింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు.ధరిత్రి దినోత్సవం వేడుకలు ఘనంగా జరపడం పట్ల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, కరస్పాండెంట్ రాజేశ్వరి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, కెఎస్ఆర్ఎం అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ మద్యం దుకాణానికి తాళం

ఎస్ఐ దుర్భాషలాడారని సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్ల ఆరోపణ
దుకాణాల వద్ద మందుబాబులు పడిగాపులు

మద్యం దుకాణాన్ని మూసివేసిన సూపర్వైజర్లు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లె పోలీసుల వేధింపులతో తాము పనిచేయలేమంటూ ప్రభుత్వ మద్యం దుకాణాలకు తాళాలు వేసిన ఘటన లక్కిరెడ్డిపల్లెలో చోటు చేసుకుంది. సోమవారం మద్యం దుకాణాల సూపర్వైజర్ల సభాపతి నాయుడు, నాగేంద్ర ఇరువురిని లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసుల సమక్షంలో దుర్భాషలాడినట్లు సూపర్వైజర్లు వాపోయారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు మూడు బాటిల్స్ మాత్రమే ఇవ్వాలనే నిబంధనలు పాటిస్తూ ఉన్నామన్నామని తెలిపారు. ప్రభుత్వ మద్యం దుకాణాల ప్రాంతాలలో పోలీసులు ఇన్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకున్నారని, మందుబాబులకు మూడు బాటిళ్లు కాకుండా , ఎక్కువ ఎందుకు ఇవ్వడం లేదంటూ బెదిరింపు ధోరణితో తమను ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడడం బాధాకరమని సూపర్వైజర్లు అన్నారు. పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకే మేము మద్యం విక్రయిస్తున్నామని ఎస్ఐకి సమాధానం చెప్పినా వినకుండా ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ మేరకు స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ కడప డిఎంకి ఫిర్యాదు చేసి తాము మద్యం దుకాణాలను మూసి వేస్తున్నట్లు చెప్పామని అన్నారు. ఈ విషయంపై ఎస్ఐ విష్ణువర్ధన్‌ను వివరణ కోరగా ఎన్నికలవేళ ఎక్కువ క్వాంటిటీ అమ్ముతున్నారని సమాచారం రావడంతో పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చామని అన్నారు. మద్యం దుకాణ ప్రాంతంలో తాము ఏర్పాటు చేసిన ఇన్ ఫార్మర్లను సూప ర్వైజర్లు బెదిరిస్తున్నారని ఆడిగామని అంతే తప్ప సూపర్వైజర్లపై ఎటువంటి దుర్భాషలాడలేదని ఎస్ఐ తెలిపారు. మద్యం దుకాణాన్ని మూసివేయడంతో మందు బాబులో దుకాణం వద్ద పడిగాపులు కాశారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి

-పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నేత నర్రెడ్డి శివ ప్రకాష్, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్ రెడ్డిలు కోరారు. సోమవారం వేంపల్లెలోని కాపువీధి, హరిజన వాడ, క్రిష్టియన్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కడప ఎంపిగా షర్మిలను, పులివెందుల అసెంబ్లీ స్థానానికి ధ్రువకుమార్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయడంతో పాటు ఏపికి ప్రత్యేక హోదా వస్తుందని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు.ప్రజల నుండి కాంగ్రెస్ పట్ల మంచి స్పందన ఉన్నట్లు చెప్పారు.అన్ని వర్గాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

- తొమ్మిది మంది అరెస్టు

ప్రజాశక్తి - రామసముద్రం

మండల కేంద్రం రామసముద్రంలో ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పేకాట స్థావరాలపై దాడులు చేసి పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మండలంలోని ఎగువపాళ్యం సమీపంలో నిఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.9840 రూపాయలు సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-ముద్దనూరు

లారీ దిగుతూ ప్రమాదవశాత్తు కింద పడి షేక్షావల్లి(38) అనే లారీ డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ముద్దనూరులోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో నివాసం ఉన్న షేక్షావల్లి లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. ఆదివారం కడప రహదారిలోని మెకానిక్ షాప్ వద్ద లారీ మరమ్మతులు చేయించేందుకు లారీ నుండి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో మర్మాంగాలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. 108లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.మృతుని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని మాలెపాడు గ్రామానికి చెందిన కాకనూరు పుల్లారెడ్డి (28) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. నాపరాయి గనులలో కూలీ పని చేస్తూ ఉండేవాడని తెలిపారు. ఏప్రిల్ 10న పుల్లారెడ్డి అనే వ్యక్తి ఇంటి నుండి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని, సోమవారం తన తండ్రి నాగిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా ఆచూకీ తెలిసినవారు 9121 100533 నెంబర్‌కు తెల పాలని కోరారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కాశినాయన

మండల పరిధిలోని వరిగుంట్ల గ్రామానికి చెందిన జాకీర్ మున్ని(36) అనే మహిళ ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. పోలీసుల వివరాల మేరకు. .ఆదివారం రాత్రి భార్యాభర్తలు ఇద్దరు గొడవపడినట్లు స్థానికుల ద్వారా సమాచారం అందిందని అన్నారు. తెల్లవారిసరికి మున్నీ ఉరివేసుకొని మృతి చెందిందని తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ఎస్ఐ రమణ తెలిపారు.

చంద్రబాబువి ఉత్తుత్తి హామీలు

ప్రజాశక్తి-వీరబల్లి

టిడిపి అధినేత చంద్రబాబు ఉత్తుత్తి హామీలు ఇస్తున్నారని రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకే పాటి అమర్నాథ్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో తెలియజేశారు. సోమవారం మండలంలోని సానిపాయి, ఓదివీడు, పంచాయతీ గ్రామాల్లో ఏం మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి, మదన్ రెడ్డి, రాజేందర్ నాథ్ రెడ్డి, వీర నాగిరెడ్డి, ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం, ర్యాలీ, నిర్వహించారు.ఆయా పంచాయతీల్లో ప్రజలు బొట్టు పెట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు హామీలు కూడా అమలు చేయలేదన్నారు. చంద్రబాబుకు, జగనన్నకు,ఉన్న తేడా అన్నారు. టిడిపి వాళ్ళు మాయ మాటలు చెప్పడానికి ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు.

సర్టిఫికేట్లు పోయినవి

వేముల మండలం దుగ్గన్నగారిపల్లె గ్రామానికి చెందిన బి. శివకుమార్ రెడ్డి S/o బి. మల్లికార్జున రెడ్డి అనే నేను దుగ్గన్నగారిపల్లె నుండి వేములకు నా విద్యార్హతకు చెందిన ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, ఎంసిఏకు చెందిన నా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లుతుండగా కింద పడిపోయాయి. కాబట్టి నా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికినచో నా అడ్రసుకు గాని, నా ఫోన్ నెంబర్ 9035150727 కు ఫోన్ చేయండి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, పీలేరు వారి కోర్టులో

I.A.No. 221 of 2019
O.S.No. 88 of 2011

మోకొటి రెడ్డప్ప. ...పిటిషనర్/వాది

Vs

మోకొటి నారాయణస్వామి మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

17వ రెస్పాండెంట్‌కు నోటీసు

17వ రెస్పాండెంట్
టి.అనూష, W/o యశ్వంత్, నెహ్రూబజార్, పీలేరు టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా.

పై పిటిషనరు దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై 25.04.2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు నేరుగా కాని, న్యాయవాది ద్వారా కాని 25.04.2024వ తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

ఆర్. చంద్రశేఖర్
న్యాయవాది, పీలేరు.

మహారాజశ్రీ లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

I.A.No. 788/2023
O.S.No. 108/2023

బండమీద భారతి W/o గురునాథ్, వయస్సు 43 సం॥, కురవపల్లి, మాధవరం గ్రామం, రాయచోటి మం॥, అన్నమయ్య జిల్లా. ...పిటీషనర్/వాది

Vs

ముక్కంటి. కవిత, W/o రెడ్డెయ్య, వయస్సు 40 సం॥, గ్రంధే వాండ్లపల్లి, పెదివీడి గ్రామం, వీరబల్లి మం॥, అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది నెం.6.

ప్రకటన

పై నెంబరు యొక్క దావాలోని వాది నీ పైన మరియు ఇతర ప్రతివాదులపైన సూటు దాఖల ఆస్థిలో తన హక్కును నిర్ధారించమని మరియు భాగపరిష్కారం కొరకై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీరు 01.05.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//

K.NAGAMALLU, B.Com.,L.L.B
Advocate,
L.R.Palli, Rayachoty.

మహారాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

E.P.No.21/2022
O.S.No.283/2019

శ్రీరామ ప్రతాప్,S/o ప్రభాకర్, వయస్సు 65సం॥, హిందూ, వ్యాపారం, సాకిన్ గ్రామం, డోర్‌నెం.15-489-9-3, బాలాజీనగర్-2, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...పిటీషనరు/డి.హెచ్ఆర్.

Vs

కె.సుధాకర్‌రెడ్డి, S/o సుబ్బారెడ్డి, వయస్సు 49సం॥, వ్యాపారం, డోర్‌నెం.3/323-1, సాయికుటీర్ రోడ్, వైఎంఆర్ కాలనీ, ప్రొద్దుటూరు టౌన్. ...రెస్పాండెంట్/జె.డిఆర్.

నోటీసు

పై నెంబరు E.P.ని పై జె.డిఆర్ అయిన నీ పైన E.P. మొత్తం రాబోట క్రింది షెడ్యూలు ఆస్తికి వేలం కోరి దాఖలు చేసియున్నాడు. అట్టి పై E.P. యందు ఏమైన ఆక్షేపణలు వున్న ఎడల 23-4-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

SCHEDULE

Kadapa District, Kamalapuram Sub-district, Veerapunayunipalli Mandal, Animela Village Fields in survey No.1198/2 to an extent of Ac.1-50 cents and in survey No.1213 to an extent of Ac.0-90 cents full/pura, in total an extent of Ac.2-40 cents, with all eausement rights.
Market value of Rs.3,00,000-00.

ఆర్. మారుతీ ప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : పిసిసి

ప్రజాశక్తి - మైదుకూరు

అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రిటర్నింగ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరాములు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ తమది టెస్ట్ మ్యాచ్ కాదు, 20-20 క్రికెట్ మ్యాచ్ అన్నారు. ఎన్నికలలో విజయం తప్పక సాధిస్తామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని మన రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ సీటు గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.శ్రీరాములు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, వైసిపి చెప్పుకున్నంత అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. టిడిపి, వైసిపి నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసమే రాజకీయాలలో ఉన్నారని, ప్రజల సమస్యల కోసం కృషి చేయలేదని విమర్శించారు.

రాయచోటి : ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి ఉద్భవించిన మతతత్వ పార్టీ బిజెపిలో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ, తొత్తుగా మారిన వైసిపికి ఓటుతో బుద్ధి చెప్పడానికి నేడు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకష్ అన్నారు.కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బండ్లపెంట పూల తోట మాదిగ పల్లెలో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బరుగు మంజునాథ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి-ఖాజీపేట

వైసిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతోందని, ముఖ్యమంత్రిగా మళ్లీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డితో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు, ఎపిఎస్ఆర్టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంపిపి అబుబకర్ సిద్దిక్, అగ్రహార సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, దుగ్గి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మండలం కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, కునవారిపల్లె సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి, అమరేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

'పుట్టా'సమక్షంలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు : మైదుకూరు మండలం ఎర్రపల్లె పంచాయతీకి చెందిన కరెంట్ వెంకటసుబ్బయ్య, కుందేళ్ల నడిపి వెంకట సుబ్బయ్య, బయన బోయిన నరసింహులు, బొజ్జ నరసింహులు తదితర అనుచర వర్గం సుమారు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తనను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాలా ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా తానే చూసుకుంటానని చెప్పారు. అందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో త గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య, కిషోర్, బొజ్జ ఓబయ్య, అంబటి శివారెడ్డి, వెంకట శివ, రమణారెడ్డి, పెద్ద గురవయ్య, గురవయ్య, ఎర్రపల్లె వెంకట సుబ్బయ్య, రామసుబ్బయ్య, నాగయ్య, డీలర్ శ్రీను పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలోకి 40 కుటుంబాలు

మైదుకూరు మండలంలోని అప్పనపల్లి గ్రామానికి చెందిన పాలూరు ధనలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపిలోకి 40 కుటుంబాలు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సమక్షంలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసిపిలోకి చేరిన 70 కుటుంబాలు

కడప : నగరంలోని 40 డివిజన్‌లోని మరియాపురంలో సోమవారం టిడిపి నుంచి వైసిపిలో సుమారు 70 కుటుంబాలు చేరాయి. వారికి ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, సీనియర్ నాయకులు మాసీమ బాబు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భాస్కర్, రిటైర్డ్ టీచర్ బాలస్వామి, కల్లూరు ప్రసాద్, అన్నమ్మ,సుజాత, లక్ష్మి మిత్రబృందం వైసిపిలో చేరారు.

అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేద్దాం

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో, రాష్ట్రంలో తిరిగి పూర్వ వైభవం సంతరించుకుందని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై.ఎస్. షర్మిలను, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అఫ్జల్ ఖాన్‌ను, కడప పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రతి ఒక్కరిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేద్దామని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ ఖాన్, పార్టీ నాయకులు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షులు సుజాతా రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా

ప్రజాశక్తి - మైదుకూరు

తాను గత రెండుసార్లుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాను, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్‌కు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి తరపున మూడవసారి నామినేషన్ దాఖలు చేశాను అన్నారు. కేవలం సేవ చేసేందుకు మాత్రమే తాను రాజకీయాలకు వచ్చాను అన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు మల్లోత్రా, బిజెపి నాయకుడు మాచునూరు సుబ్బరాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో వైసిపి చెందిన ఇండ్ల సుబ్బారెడ్డి, రెడ్యం రవీంద్ర రెడ్డి, తవ్వా ఓబుల్ రెడ్డి, ఇండ్ల చిన్న సుబ్బారెడ్డి, రెడ్యంఈశ్వర్ రెడ్డిలతో పాటు పలు కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సందుల నాగ శివారెడ్డి, అది నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోవింద్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఫరూక్, జండాల మా భాష, ఖదీరుల్లా, పుల్లయ్య నాయుడు, బొగ్గుల చంద్రబాబుల రెడ్డి, దామోదర్ రెడ్డి, పిచ్చి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాధవి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- కడప అర్బన్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 35వ డివిజన్ నకాష్ (దుబాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్) నుంచి కడప టిడిపి అభ్యర్థి మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సంక్షేమ పథకాల గురించి గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి లయన్ మన్సూర్, జావీద్, వాషిమ్ ఖాన్, సయ్యద్ మస్తాన్ వలి, సాదిక్ హుస్సేన్, షైక్ ఇస్మైల్,అస్లాం బాషా, సబ సాహెబ,అప్సరఖాన్, అప్సర్, రాఘవ, వాజీద్, లింగారెడ్డి, హమీద్ భుకరి, షకీల్లా ఖాన్, జిలాని, ఫరూక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఇఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ విరమణ పొందిన రామచంద్రారెడ్డిని సోమవారం మండల విద్యాశాఖ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు సంఘాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, తల్లి తండ్రి తర్వాత గురువే విద్యార్థి భవిష్యత్‌కు పాటుపడుతారని చెప్పారు. ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పటికీ ఉపాధ్యాయుడు మాత్రం అదేస్థానంలో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ 1 సి.ఎస్ జాఫర్ సాధిక్‌తో పాటు పలు సంఘాల ఉపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారిని ఆదరించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని బి. చెర్లోపల్లి గ్రామంలో టిడిపి నాయకులు జయ భరత్ రెడ్డి, జోగి రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుజ్జల ఈశ్వరయ్య

బోగస్ సంస్థల అభిప్రాయాలను పట్టించుకోవద్దు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎన్నికల నిర్వహణ విధానంలో ప్రజలకు, ఓటర్లకు ప్రమేయం లేకుండా, వారి అభిప్రాయం లేకుండా జరగరానిది ఏదో మరోసారి జరుగుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని, బోగస్ సంస్థల అభిప్రాయాలను పట్టించుకోవద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య అన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఐ రాజంపేట శాసనసభ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ తరపున రాజంపేటలోని రాంనగర్, పాత బస్టాండ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఇంత ఘోరంగా, దుర్మార్గంగా అసమర్థ పాలన చేస్తున్నా, వైఫల్యం చెందినా తిరిగి ఈ పార్టీ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టనున్నారని.. దాదాపు అన్ని బాడుగ సంస్థలు, బోగస్, నకిలీ సంస్థలు.. తమ అశాస్త్రీయ, ఊహాజనిత సర్వేలలో పేర్కొంటూ, ఊదరగొట్టుతున్నాయన్నారు. ఈ బోగస్ సర్వే సంస్థల విశ్వసనీయత, పనితీరు, ప్రామాణికతపై అనేక అపోహలు, అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. సకాలంలో ప్రతి నెల ఒకటి, రెండూ తేదీలలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని, కాంట్రాక్టు, పొరుగు సేవలు సహ వివిధ పేర్లతో తాత్కాలిక సేవలు అందిస్తున్న చిరు ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.రాధాకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా, సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, నాయకులు పట్టణ కార్యదర్శి సికిందర్, కేశం ప్రసాద్ రాజశేఖర్, నాగమ్మ శివయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు సంబంధించి యుపిఎస్‌సి నిర్వహించిన సివిల్స్ 2024 పరీక్ష ఫలితాలలో జిల్లాకు చెందిన ముగ్గురు ఉత్తీర్ణత సాధించడం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ నరసింహారావు, కడప జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలిపారు. సోమవారం కడప యుటిఎఫ్ భవన్‌లో నిర్వహించిన సివిల్స్ విజేతల అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు లక్షల మందికి పైగా పోటీపడి రాసిన అత్యున్నత స్థాయి కేంద్ర ప్రభుత్వ సేవల పరీక్షలలో కన్నెబోయిన శ్రీనివాస్ 526వ ర్యాంకు, మద్దిపాటి నాగ భరత్ 580 వ ర్యాంకు, ధనుంజయ కుమార్ 810 వ ర్యాంకు సాధించి సివిల్స్ కు అర్హత సాధించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. వీరు ముగ్గురు భవిష్యత్తులో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సివిల్స్ విజేతలు మాట్లాడుతూ ఎన్నో అవరోధాలను ఛేదించి, కఠోరమైన దీక్షతో అత్యున్నత స్థాయికి రావడానికి కృషి చేశామని, ప్రభుత్వ విద్యారంగం వల్లే తాము ఈ స్థానంలో ఉన్నామని చెప్పారు.

మద్యం దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల : పట్టణంలోని మద్యం దుకాణాలను సోమవారం జిల్లా ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలలో పరిమితికి మించి విక్రయాలు చేయకూడదని వారు తనిఖీ చేపట్టారు. దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశాలలో భాగంగా పట్టణంలోని మద్యం దుకాణాలను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, ఎక్సైజ్ ఎస్ఐ కృష్ణ కుమార్, ఎస్ఐ నాగూర్ హుస్సేన్, జిఎస్‌టి అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్ సునీల్ కుమార్ బృందం పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్

కాలుష్యంతో అల్లాడుతున్న భూమాతను కాపాడుకోవాలి

- జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రస్తుత రోజుల్లో తాగేనీరు, పీల్చేగాలి, నివసించే నేల ఇలా అన్ని కాలుష్యంలో చిక్కుకున్నాయని, పెరిగిపోతున్న భూతాపం వాతావరణ కాలుష్యంతో అల్లాడుతున్న భూమాతను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపరితలంపై ఉన్న వనరులేకాక భూగర్భజలాలు, ఖనిజవనరులను పలు దేశాలు విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల భూతాపం పెరిగి రాబోయే కొన్ని దశాబ్ధాలలో ముడిచమురు నిల్వలు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మనం నివసిస్తున్న ప్రాంతాన్ని కాలుష్య రహితంగా, పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా కృషి చేసి రాబోవు తరాలకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన వాతావరణం అందించడమే ప్రపంచ ధరిత్రీ దినోత్సవ ముఖ్య ఉద్ధేశమన్నారు. కార్యక్రమంలో జెవివి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

లెనిన్ మహనీయుని సేవలు చిరస్మరణీయమని, విద్యార్థులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెనిన్ 154వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి బోల్షవిక్ రష్యాలో విప్లవాన్ని విజయపథంలో నడిపి నటువంటి ఘనత కామ్రేడ్ లెనిన్ దేనని పేర్కొన్నారు. రష్యాలో ఫ్యూడలిజంకు, సేద్యపు బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి శ్రామికవర్గ విముక్తి కొరకు అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ రూపొందించిన మార్స్ మార్క్సిజం సిద్ధాంతాన్ని మరింత అభివృద్ధి చేసి దానిని మార్క్సిజాన్ని సజీవ మార్గదర్శిగా, ఆయుధంగా మలచుకుని రష్యాలో విప్లవాన్ని విజయవంతం చేశాడని తెలిపారు. లెనిన్ సిద్ధాంత కర్త, ఆచరణ, ఆదర్శ, విప్లవ భావాలు గల నాయకుడని తెలిపారు. ఆయన ప్రపంచంలో ఉన్నటువంటి విప్లవకారులకు ప్రేరణ, స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, హరినితిన్, లక్ష్మీప్రసాద్, ప్రసాద్, ప్రేమేష్ పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి అభ్యర్థులిద్దరూ ప్రజలను పీడించే వాళ్లే

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేసు

ప్రజాశక్తి-కమలాపురం

ఇండియా వేదిక బలపరుస్తున్న కమలాపురం అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి గాలి చంద్రను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు ప్రజలను కోరారు. సోమవారం కమలాపురం అడ్డరోడ్డు నుండి సిపిఐ శ్రేణులు నాయకులు ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గాలి చంద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి రెండు ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తున్నాయన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ తన అంతర్గత ఎజెండాను దేశ ప్రజలపై రుద్దుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తుందన్నారు. దేశంలో పేదరికం నిరుద్యోగం ధరల పెరుగుదల రోజురోజుకు పెరుగుతుందన్నారు. కొత్త, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులు ప్రైవేటుపరం చేస్తుందన్నారు పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందన్నారు. దొంగ నోట్లను నల్లధనాన్ని, అవినీతిని అరికట్ట లేకపోయిందన్నారు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తుందన్నారు. సిబిఐ, ఇడి, ఐటి వ్యవస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడం వాళ్ళను జైల్లో నిర్బంధించడం చేస్తుందన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపడతామని, కడప కొప్పర్తి పారిశ్రామిక వాడలో భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఊదరగొట్టిన జగన్మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరంలో చేసింది ఏమీ లేదన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలు పక్కనపెట్టి భూ కబ్జాలు దోపిడీ దౌర్జన్యాలకు పాల్పడుతూ అధికారాన్ని ఉపయోగపెట్టుకొని విచ్చలవిడిగా కోట్లు రూపాయలు దోచుకున్నారే తప్ప నియోజకవర్గాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా నాయకులు రామమోహన్, దస్తగిరిరెడ్డి, సిపిఐ నాయకులు చంద్రశేఖర్, జి.నాగేశ్వరావు, జి.వేణు గోపాల్, ఎన్.వెంకట శివ, సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, బషీర్ నిషా, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, బాదుల్లా, గంగా సురేష్ పాల్గొన్నారు.

సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి చంద్ర నామినేషన్‌కు ర్యాలీగా వెళుతున్న నాయకులు

'నల్లారి' సోదరులకు డిపాజిట్లు దక్కవు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పీలేరు/కలకడ/కలికిరి

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డిలకు అపజయం తప్పదని, వారికి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం పీలేరు, కలకడ, కలికిరిలో నిర్వహించిన వైసిపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిరణ్ కుమార్‌రెడ్డిని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుటుంబం చాలా ఆదరించిందని, ఆయనకు చీఫ్ విప్, స్పీకర్ పదవులు కూడా ఇచ్చిందని వాటిని అడ్డు పెట్టుకుని ఆయన ఢిల్లీకి పోతూ, వస్తూ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం చిదంబరం, సోనియా గాంధీలతో పైరవీలు నడిపి ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా మూడున్నరేళ్ల పాలనలో పీలేరుకు వరగబెట్టిందేమీలేదని, పేద రైతుల నోళ్ళు కొట్టి వారి భూములను ఎపిఐఐసికి అప్పగించి, చేతులు దులువుకున్నారని, ఆ స్థలంలో ఒక్క పరిశ్రమైనా ఏర్పాటు చేయలేక పోయారని విమర్శించారు. ఆయనకు పదవి లేకున్నా అహం అహంకారం వదల్లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎండపల్లి శ్రీనివాసులురెడ్డి, పీలేరు కె.వి పల్లి మండలాల వైసిపి ఎన్నికల బాధ్యులు పెద్దిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ వైసిపి బాధ్యులు, డిసిసిబి చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, పీలేరు జడ్‌పిటిసి ఏటి రత్న శేఖర్ రెడ్డి, ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, పంచాయితీ రాజ్ అభివృద్ధి మండలి నాయకులు డాక్టర్ షేక్ హబీబ్ బాష, నాయకులు డాక్టర్ కదిరి వెంకటరామయ్య, డాక్టర్ మల్లికార్జున, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, ఎంపిపి శ్రీదేవి రవికుమార్, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ జడ్‌పిటిసి పద్మజ లోకవర్ధన్, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిద్ధార్థ గౌడ్

డ్రైవర్లకు అండగా ఉంటా : సిద్ధార్థ

ప్రజాశక్తి-రాయచోటి : ఉభయ తెలుగు రాష్ట్రాలలో డ్రైవర్ అందరికీ అండగా ఉంటానని ఉభయ తెలుగు రాష్ట్రాల డ్రైవర్లు అధ్యక్షులు సిద్ధార్థ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎన్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో డ్రైవర్ల పైన దాడులు పెరిగిపోయాయన్నారు. గతంలో ఎమ్మెల్సీ డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారన్నారు. ఇటీవల కాలంలో రామపురం మండలంలో టిడిపి రథం డ్రైవర్‌పై స్థానిక ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం సరికాదన్నారు. తన పైన కూడా ఈ ప్రాంతంలో అనేకసార్లు కేసులు నమోదు చేశారన్నారు కనీసం రాయచోటిలో వాహనాలకు ఒక స్టాండ్ కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి కలిసి పనిచేశామన్నారు. నిత్యం డ్రైవర్లపైన దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో డ్రైవర్లు తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రాయచోటి నియోజకవర్గం నుంచి రాంప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు తమ్మిశెట్టి రాము, ఎం.నాగార్జున, బాషా, నాగేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

వ్య.కా.స నుంచి జిల్లా అధ్యక్షులు బహిష్కరణ

ప్రజాశక్తి-చిట్వేలు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న ఎం.జయరామయ్యను జిల్లా అధ్యక్ష పదవి నుంచి ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘ నిబంధనలకు, నిర్మాణానికి, భిన్నంగా, వ్యతిరేకంగా, పనిచేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అవినీతికి పాల్పడినందుకు, క్రమశిక్షణ ఉల్లంఘనకు, పాల్పడినందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆయన చేస్తున్న పనులకు మా సంఘానికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ విషయం వ్యవసాయ కార్మికులు, ప్రజలు, గుర్తించాలని, తెలిపారు. కార్యక్రమంలో ఓబిలి పెంచలయ్య పాల్గొన్నారు.

రాజంపేట ఎంపీకి నామినేషన్ వేస్తున్న మిథున్‌రెడ్డి

రాయచోటి అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కమలాపురం అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న సిపిఐ చంద్ర

బద్వేలు అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న సుధ

బద్వేలు అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న విజయజ్యోతి

కమలాపురం అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న రవిరెడ్డి

కడప ఎంపీకి నామినేషన్ వేస్తున్న వేణు

మైదుకూరు అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న సుధాకర్

నాలుగో రోజూ నామినేషన్ల జోరు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలో నాలుగో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జోరుగా సాగింది. కడప పార్లమెంట్‌కు 5, అసెంబ్లీ స్థానాలకు 33, రాజంపేట పార్లమెంట్‌కు 9, అసెంబ్లీ స్థానాలకు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. పులివెందులలో ముఖ్యమంత్రి జగన్ తరపున నామినేషన్ మనోహర్‌రెడ్డి దాఖలు కాలేదు.

- ప్రజాశక్తి యంత్రాంగం